ఒరుపైనా, వర్షమైనా.. జెట్టీలే దిక్కు

- ఏజెన్సీ గూడేలకు ప్రాథమిక వైద్యం నేటికీ అందని ద్రాక్ష
- పురిటినొప్పుల వేళ ఆదివాసీ గర్భిణులకు మరింత నరకం

చర్ల, సెప్టెంబర్ 16: ఏజెన్సీ గూడేలకు ప్రాథమిక వైద్యం నేటికీ అందని ద్రాక్షగానే మిగిలింది. నగరీకరణ, నాగరిక సమాజాలు విస్తరిస్తున్న వేళ ఆదివాసీ అతివలు అమ్మతనాన్ని ఆస్వాదించాలంటే.. అనంత కష్టాలు పడాల్సిందే. ముఖ్యంగా గిరిజన గర్భిణులు మరో బిడ్డకు జన్మనివ్వాలంటే.. ఒరుపైనా, వర్షమైనా జెట్టీల్లోనే దవాఖానకు చేరుకోవాలి. పురిటినొప్పుల వేళ వారు ప్రాథమిక వైద్యం పొందాలన్నా కిలోమీటర్ల మేర నడవాల్సిందే. గర్భిణులను జెట్టీలో పడుకోబెట్టి భుజాలు మార్చుకుంటూ అక్కడి యువకులు పరుగులు పెట్టాల్సిందే. అందుకు సోమవారం ఇద్దరు గర్భిణులు అనుభవించిన పురిటినొప్పుల వేదన అద్దంపడుతున్నది. భద్రాద్రి జిల్లా ఏజెన్సీ మండలమైన చర్లలోని బట్టిగూడెం గ్రామానికి చెందిన రవ్వ సుబ్బమ్మ, రవ్వ దేవిలకు పురిటినొప్పులు ప్రారంభయ్యాయి. అందుబాటులో వైద్యశాల లేదు. సత్యనారాయణపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వారిని తరలించేందుకు ఆదివాసీ యువకులు అనేక పాట్లు పడ్డారు. ఇద్దరినీ వేర్వేరు జెట్టీలపై మోసుకుంటూ మూడు కిలోమీటర్ల మేర నడిచి వచ్చారు. అటవీ మార్గం ద్వారా ప్రయాణించి రోడ్డు పాయింట్ ఉన్న తిప్పాపురం వద్దకు చేరుకున్నారు. అక్కడి నుంచి అంబులెన్స్ ద్వారా సత్యనారాయణపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. ప్రాథమిక చికిత్స అనంతరం భద్రాచలం ఏరియా దవాఖానకు తీసుకెళ్లారు.

భద్రాద్రి జిల్లా బట్టిగూడెం గ్రామం నుంచి పురిటినొప్పులతో బాధపడుతున్న గర్భిణిని జెట్టీపై దవాఖానకు తరలిస్తున్న యువకులు

ల్యాబ్ టెక్నీషియన్ల పని నర్సులతో!

అదనంగా శాంపిళ్లు, రిపోర్టుల సేకరణ బాధ్యతలు

హైదరాబాద్, సెప్టెంబర్ 16 (నమస్తే తెలంగాణ): ల్యాబ్ టెక్నీషియన్లు చేయాల్సిన పనిని తమతో చేయిస్తున్నారంటూ నర్సులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ల్యాబ్ టెస్టుల కోసం రోగుల నుంచి రక్త, మూత్ర నమూనాల సేకరణ, ల్యాబ్‌లో అప్పగింత, రిపోర్టులను తీసుకొచ్చే బాధ్యత కూడా తమపైనే వేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నాగర్ కర్నూల్ జిల్లా దవాఖాన సూపరింటెండెంట్ ఇటీవలే సర్క్యులర్ కూడా జారీ చేశారు. అన్ని దవాఖానల్లో ఇదే పరిస్థితి ఉన్నదని నర్సులు వాపోతున్నారు. నిబంధనల ప్రకారం ఈ పనులు ల్యాబ్ టెక్నీషియన్లు చేయాల్సి ఉంటుంది. స్టాండింగ్ ఆర్డర్స్‌లోనూ స్పష్టంగా పేర్కొన్నారు. సరైన పద్ధతిలో శాంపిళ్ల సేకరణ, రవాణా, పరీక్షలు జరగాలంటే ల్యాబ్ టెక్నీషియన్లే చేయాల్సి ఉంటుందని నర్సులు చెబుతున్నారు. సరైన శిక్షణ లేని తమతో ఆ పనిచేయిస్తే, ఒకవేళ ఏదైనా తప్పిదం జరిగితే బాధ్యతెవరిదని ప్రశ్నిస్తున్నారు. 'నిబంధనల ప్రకారం ప్రతి 45 మంది పేషెంట్లకు ఒక నర్సు ఉండాలి. కానీ మా వార్డులో 73 మంది ఇన్ పేషెంట్లు ఉంటే.. నేను ఒక్కదాన్నే ఉన్నాను' అని ములుగు జిల్లాకు చెందిన ఓ నర్సు వాపోయారు. దీంతో పేషెంట్ కేర్‌పై ప్రభావం పడుతున్నట్లు తెలిపారు. ఇప్పటికే ఫార్మసీ విధులు నిర్వహిస్తున్నామని, ఇప్పుడు ల్యాబ్ టెక్నీషియన్ బాధ్యతలు కూడా అప్పగించడం సరికాదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి తమపై పనిభారం తగ్గించాలని కోరుతున్నారు.

ప్రపంచంలోనే వృద్ధ మార్జాలం మృతి

లండన్, సెప్టెంబర్ 16: ప్రపంచంలోనే అత్యంత వృద్ధ మార్జాలం రోజీ మరణించింది. యూకేలో నార్విచ్‌లోని ఆ పిల్లి యజమానురాలు లిలా బ్రిసెట్ ఇటీవల దానికి అంతిమ వీడ్కోలు పలికారు. ప్రపంచంలోనే అత్యంత వృద్ధ పిల్లిగా భావించే ఈ పిల్లి వయసు 33 ఏండ్లు. ప్రస్తుతం అత్యంత వృద్ధ పిల్లులలో కెంట్‌కు చెందిన ఫ్లాసీకి 28 ఏండ్లు కాగా, 1991లో జన్మించిన రోజీ 33వ ఏట మరణించింది. మానవుల ఆయుష్షుతో పోలిస్తే ఇది 152 ఏండ్లతో సమానం. కాగా, ఇప్పటివరకు అతి ఎక్కువ కాలం జీవించిన రికార్డు టెక్సాస్‌లోని ఆస్టిన్‌కు చెందిన క్రీమ్ పఫ్ పేరున ఉంది. ఆ పిల్లి 38 ఏండ్లు జీవించి 2005లో చనిపోయింది.

రేవంత్‌రెడ్డికి చెక్కు అందజేస్తున్న చిరంజీవి

వరద బాధితులకు 'చిరు' విరాళం

సీఎం రేవంత్‌రెడ్డికి చెక్కుల అందజేత

హైదరాబాద్, సెప్టెంబర్ 16(నమస్తే తెలంగాణ): వరద బాధితుల సహాయార్థం సినీ నటుడు చిరంజీవి రూ. 50 లక్షల విరాళం అందించారు. ఆయన తనయుడు సినీ హీరో రాంచరణ్ తరుపున మరో రూ. 50 లక్షలు వితరణ చేశారు. ఇందుకు సంబంధించిన చెక్కులను సోమవారం సీఎం రేవంత్‌రెడ్డిని ఆయన నివాసంలో కలిసి అందజేశారు. అమర్‌రాజా గ్రూ ప్ తరుపున రూ. కోటి చెక్కును మాజీ మంత్రి గల్లా అరుణకుమారి సీఎం రేవంత్‌కు అందజేశారు. గరుడపల్లి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కంపెనీ డైరెక్టర్ సంజయ్ రూ. 25లక్షలు, మాజీ ఎం పీ రాజమోహన్‌రెడ్డి రూ. 25 లక్షలు, సినీ నటులు విశ్వక్‌సేన్ రూ.10 లక్షలు, సాయిధరమ్‌తేజ్ రూ. 10లక్షలు, అలీ రూ. 3లక్షలు విరాళంగా ఇచ్చారు.

కలప కటకట

- అడవుల జిల్లాల్లోనూ అదే పరిస్థితి
- కొన్నేండ్లుగా తగ్గుతున్న ఉత్పత్తి
- హోం ఫర్నిచర్‌లో 80% విదేశీ దిగుమతులే
- రాష్ట్ర అవసరాలను తీరుస్తున్న నాగ్‌పూర్ మార్కెట్
- భారతీయ టేకుకు ప్రపంచంలోనే అధిక డిమాండ్

హైదరాబాద్, సెప్టెంబర్16 (నమస్తే తెలంగాణ): రాష్ట్రవ్యాప్తంగా కొన్నేండ్లుగా కలప ఉత్పత్తి తగ్గింది. గృహ నిర్మాణాలు పెరగడంతో డిమాండ్‌కు సరిపడా కలప దొరకడంలేదు. దీంతో కలప అవసరాలు తీర్చుకునేందుకు విదేశీ దిగుమతులపై ఆధారపడాల్సి వస్తున్నది. అటవీప్రాంతాలు దండిగా ఉన్న ఉమ్మడి ఆదిలాబాద్, ఖమ్మం, మహబూబ్‌నగర్ జిల్లాల్లోనూ ఇలాంటి వాతావరణం నెలకొనడం ఆందోళన కలిగిస్తున్నది. స్థానిక కలప లభ్యత తగ్గిపోవడంతో ధర కూడా పెరిగింది. విదేశాల నుంచి భారీగా టేకు కర్ర దిగుమతి అవుతుండటం, వాటి ధర కొంత తక్కువగా ఉండటంతో వ్యాపారులంతా దానినే ఉపయోగిస్తున్నారు.

80% విదేశాల నుంచి దిగుమతి

ప్రస్తుతం వినియోగించే టేకు కలపలో 80 శాతానికిపైగా విదేశాల నుంచి దిగుమతి చేసుకుంటున్నారు. మరికొంత ఉత్తరాఖండ్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర నుంచి వస్తున్నది. విదేశాల నుంచి ఏటా లక్షన్నర క్యూబిక్ మీటర్ల కుపైగా కలప దిగుమతి అవుతున్నట్లు అధికారులు చెప్పున్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోనే ఎనిమిది వేల క్యూబిక్ మీటర్లకుపైగా టేకు కలప అమ్ముడవుతున్నట్లు తెలిపారు.

విదేశాల నుంచి కలప

భారత్‌కు ఇండోనేషియా, సూడాన్, గనా, బ్రెజిల్, ఈక్వెడార్, శ్రీలంక తోపాటు పలు ఆఫ్రికన్ దేశాల నుంచి కలప దిగుమతి అవుతున్నది. సముద్ర మార్గంలో కోల్‌కతా, గుజరాత్, ముంబై, చెన్నై, విశాఖపట్టణం పోర్టులకు ఓడల ద్వారా కలపను పంపిస్తున్నారు. అక్కడినుంచి ట్రక్కులు, కంటెయినర్లలో వివిధ ప్రాంతాలకు రవాణా చేస్తున్నారు. గుజరాత్‌లోని కాండ్లా పోర్టు నుంచి సమీపంలోని గాంధీధామ్‌లో ఉన్న ప్రధాన వాణిజ్య కేంద్రానికి కర్రను పంపిస్తారు. అక్కడినుంచి రోడ్డు మార్గంలో మహారాష్ట్రలోని నాగ్‌పూర్, హైదరాబాద్‌కు టేకు రవాణా అవుతున్నది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ కలప అవసరాలను నాగ్‌పూర్ మార్కెటు తీరుస్తున్నది. ఈ నగరంలో 300కుపైగా కలప మిల్లులున్నాయి. ఇక్కడి వ్యాపారులు అవసరమైతే ఆయా దేశాలకు స్వయంగా వెళ్లి నాణ్యతను పరిశీలించి, కావాల్సిన సరకును ఆర్డర్ చేసి తీసుకుంటారు. గతంలో బర్మా (మయన్మార్) టేకును ఎక్కువగా ఉపయోగించేవారు. ప్రస్తుతం ఆ దేశం తన అవసరాల దృష్ట్యా ఎగుమతులు నిలివేయడంతో మిగతా దేశాలు ఎగుమతులను పెంచాయి.

మూడు గ్రేడ్‌ల్లో కలప నాణ్యత

ప్రస్తుతం టేకు కలపను 3 గ్రేడ్‌లుగా వ్యాపారులు విభజించారు.

- గ్రేడ్–ఏ టేకు కలప ధర క్యూబిక్ ఫీట్‌కు రూ.1,500 నుంచి రూ.9,000 వరకు పలుకుతున్నది.
- గ్రేడ్–బీ రకం రూ.1,200 నుంచి రూ.5,500 వరకు ఉంటుంది.
- గ్రేడ్–సీ రకం రూ.600 నుంచి రూ.3,500 వరకు పలుకుతున్నది.
- ప్రీమియం క్వాలిటీ టేకు కలప గోధుమ, తెలుపు–పసుపు రంగుల్లో ఉంటుంది. దీనిని ఎక్కువగా సముద్ర పరిశ్రమల్లో ప్రధాన ముడి పదార్థంగా వినియోగిస్తారు. అధికంగా చమురు స్వభావం ఉండటంతో నీటిని గ్రహించదు. దీని వాసన పాత చర్మం వాసనను పోలి ఉంటుంది. పడవల తయారీకి ప్రధానంగా ఈ రకం కలపను వినియోగిస్తారు. దీని నాణ్యతను వాసన ద్వారా గుర్తించవచ్చు.
- నాణ్యమైన టేకు చెక్క బంగారం రంగులో గోధుమ షేడ్స్‌తో ఉంటుంది. చెట్టు పెరిగిన స్థలం భౌగోళిక స్థితిపై దాని రంగు అధారపడి ఉంటుందని అటవీశాఖ అధికారులు చెప్తున్నారు.

మార్కెట్‌లోఆరు రకాల టేకు కలప

మార్కెట్‌లో ప్రస్తుతం ప్రధానంగా ఆరు రకాల టేకు కలప ఎక్కువగా దొరుకుతున్నది. వాటిలో ప్రతి ఒక్కటి విభిన్న లక్షణాలను కలిగి ఉంటుంది.

- బర్మా టేకు 50 ఏండ్లు పెరుగుతుంది. దీనిని బర్మాలో గుర్తించడంతో ఆ పేరు వచ్చింది. ఇది గోల్డ్ టోన్డ్ కలర్‌ను పోలి ఉంటుంది. దీనిలో అధిక నూనె పదార్థం ఉంటుంది.
- నిజానికి ప్రపంచంలోనే అత్యంత నాణ్యమైనది భారతీయ టేకు. అడవుల్లో పెరిగేందుకు అనుకూలం. చమురు స్వభావం ఎక్కువ. అంతర్జాతీయ మార్కెట్‌లో దీనికి అధిక డిమాండ్ ఉంటుంది.
- ఇండోనేషియా టేకును అంతర్జాతీయ ప్రమాణాల ప్రకారం గ్రేడ్–ఏ కింద గుర్తించారు. ఇది తేనె–టోన్ రంగులను కలిగి ఉంటుంది. ఎక్కువ కాలం మన్నికగా ఉండటంతో ప్రపంచంలోనే అత్యంత ఖరీదైనది. దీనితో తయారుచేసిన ఫర్నిచర్‌కు తరచూ నూనెతో మెరుగుపరచాలి.
- థాయిలాండ్ టేకును గుర్తించడం కష్టం. అందువల్ల దీనిని అంతరించిపోతున్న జాతిగా గుర్తించారు. దీనిని ప్రధానంగా అవుట్‌డోర్ ఫర్నిచర్‌ను తయారు చేయడానికి ఉపయోగిస్తారు.
- ఆఫ్రికన్ టేకు నాసిరకం కలప. ఇది సాధారణంగా తక్కువ నూనె కలిగి ఉంటుంది. తెగులు, చెదపురుగులు చేరే అవకాశం ఉంటుంది. ఇది 15 నుంచి 20 ఏండ్ల వరకు మాత్రమే పెరుగుతుంది.
- దక్షిణ అమెరికా టేకు చమురు, రంగు, బరువులో ఆఫ్రికన్ టేకు మాదిరిగానే డిజైన్ పరిశ్రమలో ఉపయోగిస్తారు. కఠినమైన వాతావరణానికి గురైనప్పుడు తక్కువ సంకోచం కలిగి ఉంటుంది.

స్థానిక టేకు నాణ్యమైనది

దేశీయ, విదేశీ టేకు కలప రకాల మధ్య నాణ్యతలో స్వల్పంగా తేడా ఉంటుంది. విదేశీ కలపతో పోలిస్తే స్థానిక కలప నాణ్యతలో మెరుగ్గా ఉంటుంది. ఆదిలాబాద్, ఖమ్మం, మహబూబ్‌నగర్‌లోని వాతావరణ పరిస్థితులతో ఇక్కడ పెరిగే టేకు నాణ్యంగా ఉంటుంది.

-ఆర్ఎం డోబ్రియల్, అటవీశాఖ ప్రధాన రక్షాణాధికారి

ఈనెల 21న బ్రహ్మాండమైన విడుదల



దేవి 70 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
మల్లికార్జున 70 ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి
ప్రసాద్ - ఎన్.టి.ఆర్.గార్డెన్స్ | పివిఆర్ ఐకాన్ - హైటెక్ సిటీ | ఏషియన్ స్క్వేర్ - ఉప్పల్
పివిఆర్ ఆర్.కె - బంజారాహిల్స్ | ఐనాక్స్ - బంజారాహిల్స్ | ఎం.జె.ఆర్ - నారపల్లి
పివిఆర్ పెంట్రల్‌మాల్ - పంజాగుట్ట | జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ | జుబిలీ - కూకట్‌పల్లి
పివిఆర్ ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ | ఎం.పి.మాల్ - కాచిగూడ | ఎంతో - కూకట్‌పల్లి
పివిఆర్ నెక్టవ్ మాల్ - కూకట్‌పల్లి | పశ్వవెక్టివ్ మాల్ - కూడిగూడ | ఎంతో - కూకట్‌పల్లి
పివిఆర్ గలేరియా - పంజాగుట్ట | అశోక ఎ/సి - వై.జంక్షన్ | ఎంతో - కూకట్‌పల్లి
పివిఆర్ పివిఆర్ - ఎర్రమంజిల్ | PRISM మాల్ - గచ్చిబౌలి | ఎంతో - కూకట్‌పల్లి
పివిఆర్ పివిఆర్ - మూసారంబాగ్ | మీరజ్ పివిమాస్ - దిల్‌సుఖ్‌నగర్ | ఎంతో - కూకట్‌పల్లి
పివిఆర్ ప్రెస్టవ్ ప్లైమ్ - గచ్చిబౌలి | మీరజ్ పివిమాస్ - ఐదిపిఎల్ | ఎంతో - కూకట్‌పల్లి
పివిఆర్ ఐకాన్ - హైటెక్ సిటీ | మీరజ్ పివిమాస్ - చందానగర్ | ఎంతో - కూకట్‌పల్లి
పివిఆర్ ATRIUM మాల్ - గచ్చిబౌలి | రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి | ఎంతో - కూకట్‌పల్లి
సినీపోలిస్ CCPL - మల్కాజ్‌గిరి | లక్ష్మీనరసింహ - మియాపూర్ | ఎంతో - కూకట్‌పల్లి
సినీపోలిస్ డి.ఎస్.ఎల్ - ఉప్పల్ | ఐనాక్స్ - బంజారాహిల్స్ | ఎంతో - కూకట్‌పల్లి
సినీపోలిస్ మంత్రామాల్ - అత్తాపూర్ | జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ | ఎంతో - కూకట్‌పల్లి
సినీపోలిస్ శుద్ధ - శాలిబండ | ఎం.పి.మాల్ - కాచిగూడ | ఎంతో - కూకట్‌పల్లి
మీరజ్ పివిమాస్ - దిల్‌సుఖ్‌నగర్ | పశ్వవెక్టివ్ మాల్ - కూడిగూడ | ఎంతో - కూకట్‌పల్లి
మీరజ్ పివిమాస్ - ఐదిపిఎల్ | అశోక ఎ/సి - వై.జంక్షన్ | ఎంతో - కూకట్‌పల్లి
మీరజ్ పివిమాస్ - చందానగర్ | PRISM మాల్ - గచ్చిబౌలి | ఎంతో - కూకట్‌పల్లి
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి | లక్ష్మీనరసింహ - మియాపూర్ | ఎంతో - కూకట్‌పల్లి
లక్ష్మీనరసింహ - మియాపూర్ | ఐనాక్స్ - బంజారాహిల్స్ | ఎంతో - కూకట్‌పల్లి
ఐనాక్స్ - బంజారాహిల్స్ | జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ | ఎంతో - కూకట్‌పల్లి
జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ | పశ్వవెక్టివ్ మాల్ - కూడిగూడ | ఎంతో - కూకట్‌పల్లి
ఎం.పి.మాల్ - కాచిగూడ | అశోక ఎ/సి - వై.జంక్షన్ | ఎంతో - కూకట్‌పల్లి
పశ్వవెక్టివ్ మాల్ - కూడిగూడ | PRISM మాల్ - గచ్చిబౌలి | ఎంతో - కూకట్‌పల్లి
అశోక ఎ/సి - వై.జంక్షన్ | ఎంతో - కూకట్‌పల్లి
PRISM మాల్ - గచ్చిబౌలి | ఎంతో - కూకట్‌పల్లి
ఏషియన్ సినిమాస్ - ఉప్పల్ | ఏషియన్ సినిమాస్ - దిల్‌సుఖ్‌నగర్ | ఏషియన్ సినిమాస్ - మీర్‌పేట్
ఎ.ఎం.బి. సినిమాస్ - గచ్చిబౌలి | ఏషియన్ సినిమాస్ - కొంపల్లి | ఏషియన్ సినిమాస్ - కొంపల్లి
ఏషియన్ సినిమాస్ - కొంపల్లి | ఎ.ఎం.బి. సినిమాస్ - గచ్చిబౌలి | ఎ.ఎం.బి. సినిమాస్ - గచ్చిబౌలి
ఎ.ఎం.బి. సినిమాస్ - గచ్చిబౌల